క్లుప్తంగా

కాంగ్రెస్ బలోపేతానికి కృషి



పాన్‌గల్: జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు, శ్రీరంగాపూర్ జెడ్పీటీసీ రాజేంద్రప్రసాద్‌ను జిల్లా పార్టీ కార్యాలయంలో మండల పార్టీ నాయకుల ఆధ్వర్యంలో సోమవారం శాలువా, పూలమాలలతో ఘనంగా సన్మానించారు. అందరి సహకారంతో జిల్లాలో పార్టీ బలోపేతానికి తన వంతు కృషి చేస్తానని ఆయన పేర్కొన్నట్లు వారు తెలిపారు. కార్యక్రమంలో సుధాకర్ యాదవ్, వహీద్, యాదన్న, రోహిత్, ఎంపీటీసీ ఎల్లస్వామి తదితరులు పాల్గొన్నారు.

చిన్నంబావి: వనపర్తి జిల్లా యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శిగా మండలంలోని పెద్దదగడకు చెందిన చినమోని గంగయ్య ఎన్నికయ్యారు. ఈయనకు రాష్ట్ర యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు కొత్తకాపు శివసేనారెడ్డి చేతుల మీదుగా సోమవారం నియామకపత్రం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు.

వైద్య విద్యార్థికి సన్మానం



మదనాపురం: మండలంలోని అజ్జకొల్లుకు చెందిన కాల్వగడ్డ హరిక ఎంబీబీఎస్ సీటు సాధించడంతో సోమవారం గ్రామస్తులు యువజన సంఘాలు, రాజకీయ నాయకులు వేర్వేరుగా సన్మానించారు. కార్యక్రమంలో సర్పంచ్ వాకిటి బ్రహ్మమ్మ, ఉప సర్పంచ్ రామకృష్ణారెడ్డి, అమరచింత మున్సిపల్ వైస్ చైర్మన్ జీఎస్ గోపి, బీసీ పొలిటికల్ జేఏసీ సంఘం మండల అధ్యక్షుడు మహేందర్‌నాయుడు హరికకు శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో సీపీఎం మండల కార్యదర్శి రాజు, మండ్ల రాజు, వెంకట్రాములు, రాంరెడ్డి, కుర్వ బుచ్చన్న, మన్నెం, చంద్రశేఖర్ పాల్గొన్నారు.

మక్కా యాత్రికుడు ఉస్మాన్‌కు..



మదనాపూరం: మండల కేంద్రానికి చెందిన ఉస్మాన్ ముస్లింల పవిత్ర స్థలమైన మక్కాకు వెళ్తున్న తరుణంలో సోమవారం సాయంత్రం మండల కేంద్రానికి చెందిన పలువురు నాయకులు ఆయనను శాలువా, పూలమాలతో సత్కరించారు. అల్లా ఆశీస్సులు ఉండాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో టీసీ నాగన్నయాదవ్, రవిందర్‌రెడ్డి, వడ్డె రాములు, కరుణాకర్ యాదవ్, గ్రంధాల లక్ష్మయ్య, భాస్కర్‌గౌడ్ తదితరులు ఉన్నారు.

గిట్టుబాటు ధర కల్పించాలని వినతి

వీపనగండ్ల: పెరిగిన ధరలకు అనుగుణంగా రైతులు పండించిన పంటలకు గిట్టుబాటు ధరలు కల్పించాలని కోరుతూ బీఎస్పీ నియోజకవర్గ కార్యదర్శి బెల్లి కుర్మయ్య, ఇన్‌చార్జ్ వెంకటేశ్ ఆధ్వర్యంలో సోమవారం తహసీల్దార్ కార్యాలయంలో వినతిపత్రం అందజేశారు. విత్తనాలు, ఎరువుల రేట్లు అధికమవుతున్న తరుణంలో గతంలో ప్రకటించిన గిట్టుబాటు ధరలను సవరించి తిరిగి కొత్త రేట్లను ప్రకటించాలని వారు కోరారు. కార్యక్రమంలో ప్రసాద్, రాజు, బాలు, రామకృష్ణ, శివ పాల్గొన్నారు.

చంద్రయ్యకు నివాళి

వనపర్తి టౌన్: సీపీఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు, జిల్లా మాజీ కార్యదర్శి డి.చంద్రయ్య అనారోగ్యంతో చికిత్స పొందుతూ మరణించడంతో సోమవారం కామ్రేడ్ చంద్రయ్య మృతదేహానికి కాంగ్రెస్ నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. సీపీఐ తరుపున కామ్రేడ్ చంద్రయ్య నిరుపేదల కోసం ఎనలేని పోరాటాలు చేశారని గుర్తుచేశారు. కార్యక్రమంలో కాంగ్రెస్ మత్స్యకార విభాగం జిల్లా చైర్మన్ యాదయ్య, ఎంపీటీసీ ఎల్లస్వామి, నాయకులు రోహిత్, దిలీప్ తదితరులు పాల్గొన్నారు.

అథ్లెటిక్స్ పోటీలకు ఏర్పాట్లు



ఖిల్లాఘనపురం: మండల కేంద్రంలో నిర్వహించే జిల్లా స్థాయి అథ్లెటిక్స్ పోటీలకు ముమ్మర ఏర్పాట్లు చేస్తున్నారు. మండల కేంద్రానికి చెందిన క్రాంతి క్రీడా అసోసియేషన్ ఆధ్వర్యంలో మండలంలోని సీనియర్ క్రీడాకారులు, క్రీడా అభిమానులు, ప్రజా ప్రతినిధుల సహకారంతో ఈ పోటీలను నిర్వహిస్తున్నట్లు అసోసియేషన్ అధ్యక్షుడు యాదయ్య తెలిపారు. ఈ నెల 11, 12 తేదీల్లో రెండు రోజుల పాటు ఈ పోటీలను మండల కేంద్రంలోని స్టేడియం గ్రౌండ్‌లో నిర్వహిస్తామన్నారు. 14, 16, 18, 20 ఏళ్ల వారికి వేరు వేరుగా 100 మీటర్లు నుంచి 1,500 మీటర్ల వరకు పరుగు పందెంతో పాటు షాట్‌పుట్, లాంగ్‌జంప్ పోటీలు నిర్వహిస్తామని తెలిపారు.

దుస్తులు పంపిణీ

పాన్‌గల్: మండలంలోని తెల్లరాళ్లపల్లితండాలో పనిచేస్తున్న పారిశుద్ధ్య కార్మికులకు తండా సర్పంచ్ శాంతమ్మ ఆధ్వర్యంలో సోమవారం దుస్తులు, వస్తు సామగ్రిని అందజేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ గ్రామాలను పరిశుభ్రంగా ఉంచడంలో కార్మికుల పాత్ర కీలకమన్నారు.

ఆలయాల్లో వైకుంఠ ఏకాదశి పూజలు

ఆత్మకూర్: వైకుంఠ ఏకాదశిని పురస్కరించుకొని మండలంలోని మల్లాపురం క్షేత్రంలోని ఆలయాల్లో, పట్టణంలోని శ్రీ వేంకటేశ్వరస్వామి ఆలయంలో సోమవారం ప్రత్యేక పూజలను నిర్వహించారు. ముక్కోటి ఏకాదశి సందర్భంగా భక్తులు ఆలయానికి పోటెత్తారు.

అమరచింత: వైకుంఠ ఏకాదశిని పురస్కరించుకొని పట్టణంలోని వేంకటేశ్వర స్వామి ఆలయంలో సోమవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. తెల్లవారుజాము నుంచే స్వామి వారి మూలవిరాట్‌కు పవిత్ర జలాలతో అభిషేకం, ఆలయంలో హోమం, నవగ్రహాల పూజలు చేశారు. భక్తులకు ఉత్తర ద్వార దర్శనం కల్పించారు. కార్యక్రమంలో ఆలయ నిర్వాహకులు పొరుపల్లి చింతన్న, పోబ్బతి వెంకటస్వామి తదితరులు పాల్గొన్నారు.

పాన్‌గల్: వైకుంఠ ఏకాదశిని పురస్కరించుకొని సోమవారం మండలంలోని కొత్తపేట ఆలయంలో భక్తులు పల్లకీసేవ, ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కులు తీర్చుకున్నారు. కార్యక్రమంలో తిరుపతయ్యసాగర్, కృష్ణయ్యసాగర్, కిరణ్‌సాగర్, రాధకృష్ణ, తిరుపతయ్య, మహిళలు పాల్గొన్నారు.



ఆత్మకూర్‌లో పల్లకీసేవలో పాల్గొన్న భక్తులు

కొత్తకోట: ముక్కోటి ఏకాదశి పండుగ సందర్భంగా మండల కేంద్రంతో పాటు వివిధ ఆలయాలు ఉత్తర ద్వారాలు తెరుచుకున్నాయి. మండలంలోని అమడబాకుల స్వయంభు లక్ష్మీవేంకటేశ్వరస్వామి ఆలయాన్ని విద్యుత్ కాంతులతో అలంకరించారు. ఉదయం నుంచి భక్తులు ఉత్తర ద్వారం ద్వారా స్వామి వారిని దర్శించుకున్నారు. అదేవిధంగా పట్టణ కేంద్రంలోని శ్రీకోదండ రామస్వామి ఆలయం, పట్టణ శివారులో గల వెంకటగిరి ఆలయాల్లో భక్తుల సందడి కనిపించింది.

గోపాల్‌పేట: వైకుంఠ ఏకాదశి సందర్భంగా సోమవారం మండలంలోని బుద్దారం గండి ఆంజనేయస్వామి ఆలయం, మండల కేంద్రంలోని కోదండ రామస్వామి ఆలయం, శివాలయాలు, రేవల్లి మండలంలోని కేశంపేటలోని వేణుగోపాలస్వామి ఆలయంతో పాటు చుట్టు పక్కల గ్రామాల్లోని ఆలయాలను భక్తులు సందర్శించారు. తెల్లవారుజామున ఐదు గంటల నుంచే తిరుప్పావై, తిరుప్పల్లియెచ్చి, విష్ణుసహస్రనామాలు వంటి ప్రత్యే పూజలు నిర్వహించారు.



గోపాల్‌పేటలో..



కొత్తకోట వెంకటగిరి ఆలయంలో..



కొత్తపేటలో..



అమరచింత వేంకటేశ్వర ఆలయంలో..

నేడు అయ్యప్ప మహాపూజ

అమరచింత: పట్టణంలోని అయ్యప్పస్వామి ఆలయంలో మంగళవారం అయ్యప్ప మహాపూజ కార్యక్రమాన్ని వైభవంగా నిర్వహిస్తున్నట్లు ఆలయ కమిటీ అధ్యక్షుడు మోదీ మనోహర్ రాజు తెలిపారు. ప్రతి ఏటా జనవరి 3న అయ్యప్ప స్వామి మహాపూజ కార్యక్రమాన్ని నిర్వహించడం ఆనవాయితీగా వస్తుందన్నారు. మహాపూజలో గణపతి పూజ, పల్లకీ సేవ, కలశపూజతో పాటు మధ్యాహ్నం అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తున్నామన్నారు. సాయంత్రం పడిపూజ ఉంటుందని భక్తులు అధిక అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

సబ్సిడీ కోళ్ల పంపిణీ



వీపనగండ్ల: ప్రభుత్వం నుంచి సబ్సిడీ ద్వార వచ్చిన గిరిరాజ కోళ్లను సర్పంచ్ నర్సింహారెడ్డి సోమవారం మండల కేంద్రంలో లబ్ధిదారులకు పంపిణీ చేశారు. ప్రభుత్వ సబ్సిడీ పోగా ఒక్కొక్క యూనిట్‌కు రూ.600 చెల్లించినట్లు లబ్ధిదారులు తెలిపారు. మొత్తం 27 యూనిట్లు మంజూరు కాగా ఒక్కొక్క యూనిట్‌కు 25 కోడిపిల్లలను అందజేశారు. కోడి పిల్లల పెంపకంలో మెలకువలు పాటించి ఆర్థికంగా బలపడాలని వెటర్నరీ అసిస్టెంట్ శివాజీ లబ్ధిదారులకు సూచించారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి నరేశ్‌గౌడ్ పాల్గొన్నారు.

పౌష్టికాహారంతోనే సంపూర్ణ ఆరోగ్యం

వీపనగండ్ల: పసి పిల్లల ఆరోగ్యం కోసం రాష్ట్ర ప్రభుత్వం అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా పౌష్టికాహారాలను అందజేస్తుందని, పౌష్టికాహార ప్రయోజనాలను మహిళలకు తెలియజెప్పాలని సర్పంచ్ నర్సింహారెడ్డి, విద్యాకమిటీ చైర్మన్ రాంచందర్ అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని అంగన్‌వాడీ సెంటర్ల ద్వార గర్భిణులు, బాలింతలకు పౌష్టికాహారాన్ని వారు పంపిణీ చేశారు. చిన్నారుల ఎదుగుదల కోసం బాలామృతం, గుడ్లు, పాలు, క్రమం తప్పకుండా అందించడం వల్ల చిన్నారులలో రోగ నిరోధక శక్తి పెరుగుతుందని, అంగన్‌వాడీ టీచర్లు నిబంధనలకు అనుగుణంగా ప్రభుత్వం నుంచి అందిన వస్తువులను విధిగా లబ్ధిదారులకు అందించాలన్నారు. కార్యక్రమంలో మాజీ రైతు కమిటీ అధ్యక్షుడు ఎత్తం బాలస్వామి, అంగన్‌వాడీ టీచర్లు సుగుణాభాయి, మహేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

చిన్నంబావి: మండలంలోని వెలుగొండలో సోమవారం జెడ్పీటీసీ వెంకట్రామమ్మ అంగన్‌వాడీ కేంద్రాలను సందర్శించి రికార్డులు పరిశీలించారు.



వెలుగొండలోని అంగన్‌వాడీ కేంద్రంలో రికార్డులు పరిశీలిస్తున్న జెడ్పీటీసీ వెంకట్రామమ్మ

ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న పౌష్టికాహారాన్ని బాలింతలు, గర్భిణులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. క్రమం తప్పకుండా పాలు, గుడ్లు, ఆకుకూరలు, వంటివి తీసుకోవడంతో పిల్లల్లో రోగ నిరోధక శక్తి పెరుగుతుందన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ శివమ్మ తదితరులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి ఆర్థికసాయం అందజేత

కొత్తకోట: మండలంలోని అమడబాకుల మోడల్ స్కూల్‌లో ఫిజిక్స్ ఉపాధ్యాయుడిగా పనిచేస్తూ గతేడాది అక్టోబర్ 11న గుండెపోటుతో మృతి చెందిన మౌలాలీ (38) కుటుంబానికి తోటి ఉపాధ్యాయులతో పాటు సిల్వర్ జూబ్లీ పూర్వ విద్యార్థులు విరాళాల రూపంలో రూ.6లక్షలు సేకరించారు. ఆ డబ్బులను మౌలాలీ కుమారులు రేహన్స్, అద్విక్ పేరున చెరో రూ.3లక్షల చొప్పున బ్యాంక్‌లో డిపాజిట్ చేసి బాండ్లను, రూ.10వేలు నగదును సోమవారం మౌలాలీ భార్యకు అందించారు. రానున్న రోజుల్లో మౌలాలీ కుటుంబానికి అండగా ఉంటామని వారు భరోసానిచ్చారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు తూర్పింటి నరేష్‌కుమార్, చిన్న గోపాల్, చంద్రశేఖర్ తదితరులు ఉన్నారు.

బియ్యం..

పాన్‌గల్: మండలంలోని శాగాపూర్‌లో ఇటీవల మృతి చెందిన పుట్టపాక నాగమ్మ కుటుంబాన్ని సర్పంచ్ మౌనికయాదవ్ సోమవారం పరామర్శించి, క్వింటాల్ బియ్యం అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. బాధిత కుటుంబాన్ని కొల్లాపూర్ ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్‌రెడ్డి సహకారంతో ప్రభుత్వపరంగా అన్ని విధాలుగా ఆదుకుంటామని, పిల్లల చదువుకు అండగా నిలుస్తామని భరోసా ఇచ్చారు. దీంతో పాటు గ్రామంలో నెలకొన్న సమస్యలను ఎంపీపీ మామిళ్లపల్లి శ్రీధర్‌రెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు రాముయాదవ్ సహకారంతో ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తానన్నారు. కార్యక్రమంలో ఉప సర్పంచ్ లలిత, బీఆర్ఎస్ గ్రామ పార్టీ అధ్యక్షుడు డా.తిరుపతయ్య, రాంచంద్రుడు, తిరుపతయ్యయాదవ్, చంద్రయ్య, పెద్దరవి తదితరులు పాల్గొన్నారు.



అమడబాకులలో డిపాజిట్ బాండ్‌ను అందజేస్తున్న ఉపాధ్యాయ బృందం

రేషన్ బియ్యం పట్టివేత

కొత్తకోట: అక్రమంగా రేషన్ బియ్యం తరలిస్తున్న బొలెరో వాహనాన్ని కొత్తకోట పోలీసులు పట్టుకొని స్టేషన్‌కు తరలించారు. ఎస్ఐ నాగశేఖర్‌రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం మండలంలోని కనిమెట్టకు చెందిన ఎరుకలి శ్రీను, ఎరుకలి వెంకటేష్ గ్రామాల్లో రేషన్ బియ్యాన్ని తక్కువ ధరకు కొనుగోలు చేసి సోమవారం తెల్లవారుజామున కనిమెట్ట నుంచి బొలెరో వాహనంలో తరలిస్తున్నారు. విషయం తెలుసున్న పోలీసులు వాహనాన్ని పట్టుకొని తనిఖీ చేయగా 28సంచుల బియ్యం ఉన్నట్లు గుర్తించి స్టేషన్‌కు తరలించి సివిల్ సప్లయర్స్ అధికారులకు సమాచారం ఇచ్చారు. దీంతో ఉదయం స్టేషన్‌కు వచ్చిన సివిల్ సప్లయర్స్ అధికారి నందకిషోర్ వాహనంలో గల బియ్యాన్ని పరిశీలించి రేషన్ బియ్యంగా నిర్ధారించారు. బియ్యాన్ని అక్రమంగా తరలిస్తున్న ఇద్దరిపై సివిల్ సప్లయర్స్ అధికారి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ తెలిపారు.

కొత్త సంవత్సరంలో ఉన్నతంగా రాణించాలి

వనపర్తి టౌన్: జిల్లా కేంద్రంలోని బాలుర ఉన్నత పాఠశాలలో నూతన సంవత్సర వేడుకలను సోమవారం ఘనంగా జరుపుకున్నారు. ఈ మేరకు దాతలు విద్యార్థులకు అందించిన కేక్‌లను కట్ చేసి విద్యార్థులందరికీ పంచినట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు గాయత్రి పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. పాఠశాలలో చదువుతున్న విద్యార్థుల్లో చాలా మంది పేద, మధ్య తరగతి వారున్నారని, దాతల సహకారంతో కొత్త సంవత్సర వేడుకలను కేక్‌లు కట్ చేసి జరుపుకోవడంతో ఆనందంగా ఉందన్నారు. పాఠశాల రోజులు జీవితంలో చెరగని కాగితమని, చదవు, చెలిమిలతో దాన్ని అందంగా రాసుకోవాలన్నారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు శ్రీనివాసులు పాల్గొన్నారు.



పీఆర్‌టీయూ క్యాలెండర్ ఆవిష్కరణ



కొత్తకోటలో క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న జెడ్పీవైస్ చైర్మన్ వామన్‌గౌడ్, డీఈఓ రవీందర్

కొత్తకోట: స్థానిక ఎమ్మార్సీ భవనం వద్ద పీఆర్టీయూ నూతన సంవత్సర క్యాలెండర్‌ను జెడ్పీ వైస్ చైర్మన్ వామన్‌గౌడ్, డీఈఓ రవీందర్, ఎంఈఓ కృష్ణయ్య ఆవిష్కరించారు. కార్యక్రమంలో ప్రవీణ్‌కుమార్, సత్యనారాయణ, గోవింద్, గోపాల్, సునీల్, శ్రీశైలం, లక్ష్మయ్య, శివకుమార్, ప్రవీణ్‌రెడ్డి ఉన్నారు.

పెబ్బేరు: పట్టణ కేంద్రంలోని ఎమ్మార్సీ కార్యాలయంలో ఉమ్మడి పెబ్బేరు, శ్రీరంగాపూర్ పీఆర్టీయూ ఉపాధ్యాయ సంఘం ఆధ్వర్యంలో క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మండల విద్యాధికారి జయరాములు హాజరయ్యారు. కార్యక్రమంలో మండల అధ్యక్షుడు దయానందర్, ప్రధాన కార్యదర్శి దుర్గ ప్రసాద్ యాదవ్, నాయకులు చంద్రశేఖర్‌రెడ్డి, మల్లికార్జునరెడ్డి బాలరాజు, శివశంకర్, వరప్రసాద్ రావు, శ్రీరంగాపూర్ మండల అధ్యక్షుడు చిన్న రాములు, ప్రదీప్‌కుమార్, అశోకవర్ధన్‌రెడ్డి, రంగారెడ్డి, నాగిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

రవాణా రంగ కార్మికులను ఆదుకోవాలి

వీపనగండ్ల: రవాణా రంగంలో లక్షలాది మంది కార్మికులు పనిచేస్తూ ఎన్నో సమస్యలతో సతమతమవుతున్నారని, వారి సమస్యలను తక్షణమే పరిష్కరించాలని తెలంగాణ పబ్లిక్ ప్రైవేట్ రోడ్డు ట్రాన్స్‌పోర్టు వర్కర్స్ ఫెడరేషన్ జిల్లా ప్రధాన కార్యదర్శి సూర్యవంశం రాము డిమాండ్ చేశారు. సోమవారం మండల కేంద్రంలో రవాణా రంగ కార్మికుల సమస్యల పరిష్కారం కోసం చేపట్టిన కార్మికుల సంఘర్షణ జీపు యాత్ర వాల్‌పోస్టర్లను ఆయన విడుల చేశారు. ఉన్నత చదువులు చదివిన పలువురు ఉద్యోగాలు దొరకక రవాణా రంగంలో స్థిరపడ్డారని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం, పోలీసులు అనేక రకాలుగా వారిని వేధిస్తున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. రవాణ రంగ కార్మికుల సంఘర్షణ జీపు యాత్ర 3వ తేదీన ఖమ్మం జిల్లాలో ప్రారంభమై రాష్ట్ర వ్యాప్తంగా పర్యటిస్తూ 11వ తేదీన ముగుస్తుందని ఆయన అన్నారు. కార్యక్రమంలో జిల్లా నాయకులు కుర్మయ్య, అశోక్‌రెడ్డి, మీసాల వీరస్వామి, శివ, సమరసింహారెడ్డి, శేఖర్, రవి, రాము, శివుడు పాల్గొన్నారు.



వాల్‌పోస్టర్లను విడుదల చేస్తున్న కార్మికులు

ఎంసెట్ తరగతులను సద్వినియోగం చేసుకోవాలి

కొత్తకోట రూరల్ (పెద్దమందడి): ప్రభుత్వ కళాశాలలో చదువుతున్న విద్యార్థులు ఎంసెట్ తరగతులను సద్వినియోగం చేసుకోవాలని పెద్దమందడి ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ భాస్కర్ సూచించారు. ఇంటర్మీడియట్ కమిషనర్, జిల్లా విద్యాధికారుల ఆదేశానుసారం సోమవారం పెద్దమందడి ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులకు ఎంసెట్ తరగతులను ఆయన ప్రారంభించి మాట్లాడారు. ఎంపీసీ, బైపీసీ విద్యార్థులకు ఆయా సంబంధిత లెక్చరర్లు ఇంటర్‌తో పాటు ఎంసెట్ సిలబస్‌ను బోధిస్తారన్నారు.

గోపాల్‌పేట: స్థానిక జూనియర్ కళాశాలలో సోమవారం నుంచి ఎంసెట్ తరగతులు ప్రారంభించామని ప్రిన్సిపాల్ ఉమామహేశ్వర్ తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు పేద విద్యార్థుల కోసం ఎంసెట్ తరగతులు నిర్వహిస్తున్నామని పేర్కొన్నారు.



పెద్దమందడిలో మాట్లాడుతున్న ప్రిన్సిపాల్ భాస్కర్

ఆదాయం సమకూర్చాలి

కొత్తకోట రూరల్ (పెద్దమందడి): గ్రామాల్లో ఏర్పాటు చేసిన సెగ్రిగేషన్ షెడ్డులో గల తడి, పొడి చెత్త ద్వారా కంపోస్ట్ ఎరువులను తయారు చేసి గ్రామ పంచాయతీలకు ఆదాయాన్ని సమకూర్చుకోవాలని సర్పంచ్‌లకు, పంచాయతీ కార్యదర్శులకు ఎంపీడీఓ అఫ్జల్ సూచించారు. సోమవారం మండలంలోని చిన్నమందడి, బలిజపల్లి, ముందరితండాలో ఎంపీడీఓ పర్యటించి రికార్డులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాల్లో గల పల్లె ప్రకృతి వనం, బృహత్ పల్లె ప్రకృతివనాలతో పాటు వైకుంఠధామాలను సందర్శించారు.

మహిళలకు ముగ్గుల పోటీలు

వనపర్తి టౌన్: ఆడ పిల్లలు, మహిళలు సావిత్రి బాయి పూలే ఆదర్శంగా తీసుకొని సమాజంలో ముందుకు సాగాలని జనవిజ్ఞాన వేదిక రాష్ట్ర ఉపాధ్యక్షుడు జితేందర్, రాష్ట్ర కమిటీ సభ్యుడు శ్రీనివాసులు అన్నారు. ఈ మేరకు సావిత్రిబాయి పూలే జయంతిని పురస్కరించుకొని ఆదివారం రాత్రి జిల్లా కేంద్రంలోని లక్ష్మీనరసింహకాలనీలో మహిళలకు ముగ్గుల పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఈ పోటీలో 50 మంది మహిళలు పాల్గొన్నారని చెప్పారు. కార్యక్రమంలో వేణు, జ్యోతిర్మయి, ప్రవీణ్ కుమార్ ఉన్నారు.

ముందస్తు అరెస్టులు అప్రజాస్వామికం

వనపర్తి టౌన్: పంచాయతీలకు 15వ ఆర్థిక సంఘం నుంచి వచ్చిన నిధులను రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేయకపోవడంతో సర్పంచ్‌లు అప్పులు చేసి అభివృద్ధి పనులు చేపడుతున్నారని డీసీసీ అధ్యక్షుడు రాజేంద్రప్రసాద్ అన్నారు. ఈ మేరకు పీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి సర్పంచ్‌లకు మద్దతు తెలిపేందుకు ధర్నా చేయడానికి ఇచ్చిన పిలుపునిచ్చిన నేపథ్యంలో కాంగ్రెస్ నాయకులను పోలీసులు ఎక్కడికక్కడ అరెస్ట్ చేశారు. దీన్ని నిరసిస్తూ సోమవారం జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ చౌక్‌లో ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ.. సీఎం కేసీఆర్ దిష్టి బొమ్మను దహనం చేశారు. కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు కిరణ్‌కుమార్, ఓబీసీ జిల్లా అధ్యక్షుడు కోట్ల రవి, మత్స్యకార జిల్లా అధ్యక్షుడు యాదయ్య, యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు దివాకర్ యాదవ్, ఎంపీటీసీ ఎల్లస్వామి, సమ్మద్, మధుగౌడ్, బాబా, వెంకటేష్, సర్పంచ్ వెంకటేశ్వర్‌రెడ్డి, అబ్దుల్లా తదితరులు పాల్గొన్నారు.

కొత్తకోట రూరల్ (పెద్దమందడి): రాష్ట్ర ప్రభుత్వం అనైతిక వ్యవహరించి ప్రజాస్వామ్యాన్ని అపహస్యం చేస్తుందని, ముందస్తు అరెస్టులతో ఉద్యమాలను ఆపలేరని కాంగ్రెస్ నాయకులు అన్నారు. పంచాయతీలకు చెందిన నిధులు రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేయకపోవడంతో సర్పంచ్‌లు అప్పులు తెచ్చి గ్రామాలను అభివృద్ధి చేస్తున్నారని, వెంటనే నిధులు విడుదల చేయాలంటూ టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డి ఇచ్చిన పిలుపు మేరకు కాంగ్రెస్ ఆధ్వర్యంలో హైదరాబాద్‌లో ఇందిరాపార్క్ వద్ద చేపట్టిన ధర్నాలో పాల్గొనేందుకు వెళ్తున్న కాంగ్రెస్ నాయకులను పెద్దమందడి పోలీసులు ముందస్తు అరెస్టు చేసి స్టేషన్‌కు తరలించారు. అరెస్టయిన వారిలో ఎస్సీసెల్ జిల్లా కార్యదర్శి గట్టు మన్నెం, మాజీ సర్పంచ్ శ్రీనివాసులు తదితరులు ఉన్నారు.

మదనాపురం: టీపీసీసీ ఆందోళనకు పిలుపు ఇచ్చిన మేరకు సోమవారం పోలీసులు కాంగ్రెస్ నాయకులను ముందస్తు అరెస్టు చేసి పోలీసుస్టేషన్‌కు తరలించారు. అరెస్టయిన వారిలో టీపీసీసీ మైనార్టీ రాష్ట్ర కార్యదర్శి ఎండీ అంజద్ అలీ, వేమన్న, మండలం గౌరవ అధ్యక్షుడు సత్యశీలారెడ్డి, వడ్డె కృష్ణ, శేఖర్ రెడ్డి, చుక్క మహేష్ తదితరులు ఉన్నారు.



వనపర్తిలో సీఎం దిష్టిబొమ్మను దహనంచేస్తున్న కాంగ్రెస్ నాయకులు

పాన్‌గల్: టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి పిలుపు మేరకు కొల్లాపూర్ నియోజకవర్గ పార్టీ నాయకుడు చింతలపల్లి జగదీశ్వర్‌రావు ఆదేశాల మేరకు సోమవారం మండల కేంద్రంలో కాంగ్రెస్ ఆధ్వర్యంలో సీఎం కేసీఆర్ దిష్టిబొమ్మను దహనం చేశారు. కార్యక్రమంలో కృష్ణ, నాగేష్‌నాయక్, రంజిత్, రోహిత్‌సాగర్, నరసింహ్మ, కిశోర్, రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.

అమరచింత: కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో తలపెట్టిన చలో ఇందిరా పార్కు కార్యక్రమానికి వెళ్లకుండా నాయకులను ముందస్తుగా అరెస్టు చేసి పోలీస్ స్టేషన్‌కు తరలించారు. కార్యక్రమంలో అరుణ్ కుమార్, సైమన్, తిరుపతి, ప్రసన్న కుమార్ ఉన్నారు.

ఆత్మకూర్: స్థానిక కాంగ్రెస్ నాయకులను పోలీసులు ముందస్తుగా అదుపులోకి తీసుకున్నారు. అరెస్టయిన వారిలో నాయకులు గణేష్ ముదిరాజ్, ఈర్లదిన్నె శ్రీను, రాజశేఖర్‌రెడ్డి, లక్ష్మణ్, రఘు, ఖుర్షీద్, ఖాజా, చెన్నయ్య, రవి, నరసింహ ఉన్నారు.

వీపనగండ్ల: టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి గృహ నిర్బంధాన్ని నిరసిస్తూ కాంగ్రెస్ నాయకులు మండల కేంద్రంలో సీఎం కేసీఆర్ దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. కార్యక్రమంలో నక్క విష్ణు, సాయిబాబ నాయుడు, సతీష్, ఎండీ అక్తర్, వంశీగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

ఖిల్లాఘనపురం: ప్రభుత్వం ప్రతిపక్ష నాయకులను ముందుస్తుగా అరెస్టులు చేసినంత మాత్రాన ప్రజల నుంచి వచ్చే ఉద్యమాలను ఆపలేరని కాంగ్రెస్ వనపర్తి అసెంబ్లీ సోషల్ మీడియా కోఆర్డినేటర్ ప్రతాప్ అన్నారు. పోలీసులు సోమవారం ఉదయం యూత్ కాంగ్రెస్ నాయకులను అరెస్టు చేసి స్టేషన్‌కు తరలించారు.

పెబ్బేరు రూరల్ (శ్రీరంగాపురం): కాంగ్రెస్ నాయకులను అక్రమంగా గృహ నిర్బంధం చేయడంతో ఈ పార్టీ నాయకులు ప్రభుత్వ తీరును ఎండగడుతూ మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తాలో ముఖ్యమంత్రి దిష్టిబొమ్మను దహనం చేశారు. కార్యక్రమంలో మండల అధ్యక్షుడు రాములు, ప్రధాన కార్యదర్శి వేముల శ్రీధర్, యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు గంగాధర్‌యాదవ్, ఆశన్న, పురుషోత్తం యాదవ్, చందు, కుమ్మరి గోవిందు, మదిలేటి, కార్యకర్తలు పాల్గొన్నారు.

అభివృద్ధి చూసే బీఆర్‌ఎస్‌లో చేరికలు

వనపర్తి/పెబ్బేరు రూరల్: పెబ్బేరు మండలంలోని నూగూరు దర్గా, శ్రీరంగాపూర్ దర్గా పీఠాధిపతులు, వారి అనుచరులు రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి సమక్షంలో బీఆర్‌ఎస్‌లో చేరారు. సోమవారం రాత్రి హైదరాబాద్‌లోని మంత్రి క్యాంపు కార్యాలయంలో వారికి పార్టీ కండువాలను కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. పార్టీలో చేరిన వారిలో నూగూరు దర్గా పీఠాధిపతి సయ్యద్ మక్బూల్‌పాషా, నూగూరు మజీద్ అధ్యక్షుడు సయ్యద్ మాసూమ్, శ్రీరంగాపూర్ పీఠాధిపతి సయ్యద్ షోయబ్ పాషా, శ్రీరంగాపూర్ మండల కాంగ్రెస్ మైనార్టీ సెల్ అధ్యక్షుడు అహ్మద్‌పాషా,యకులు మామూమ్, మైనోద్దీన్, షకీల్, ఆసీఫ్, బురానోద్దీన్, ఖాజాపీర్, శంషుద్దీన్, ఖర్నుల్లా, ఖాజామైనోద్దీన్, యూసూఫ్, బాబు, హఫీజ్, తోఫిక్, సర్దార్ పార్టీలో చేరారు. కార్యక్రమంలో బీఆర్‌ఎస్ మైనార్టీ సెల్ నాయకులు షేక్ జహంగీర్, శ్రీనివాస్‌రెడ్డితదితరులు పాల్గొన్నారు.

